# క్లెయిమ్‌ల మోసాలకు ఏఐతో అడ్డుకట్ట

## స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ హోల్‌టైం డైరెక్టర్ హిమాన్షు వాలియా



ఈనాడు, హైదరాబాద్: ఆరోగ్య బీమా క్లెయిమ్‌ల పరిష్కారాన్ని మరింత వేగవంతం చేయడంతో పాటు, వీటిల్లో మోసాలను అరికట్టేందుకు కృత్రిమ మేధ (ఏఐ), మెషీన్ లెర్నింగ్ (ఎంఎల్) సాంకేతికత వినియోగిస్తున్నట్లు స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్ హోల్‌టైం డైరెక్టర్ హిమాన్షు వాలియా శుక్రవారం ఇక్కడ తెలిపారు. ప్రస్తుతం క్లెయింల పరిష్కారంలో ఏఐని 20% వాడుతున్నామని, రెండేళ్లలో దీనిని 50 శాతానికి పెంచాలనే లక్ష్యంతో ఉన్నామని వివరించారు. సాంకేతికత అభివృద్ధి కోసం ఏడాది కాలంలో రూ. 200 కోట్లు పెట్టుబడులు పెట్టబోతున్నట్లు తెలిపారు. బీమా రంగంలో 6-7% మోసపూరిత క్లెయింలు వస్తున్నాయన్నారు. ఏఐ, ఎంఎల్ వినియోగం వల్ల క్లెయింల పరిష్కార సమయం తగ్గడమే కాకుండా, క్లిష్టమైన కేసులనూ నిశితంగా పరిశీలించే అవకాశం కలుగుతుందని వివరించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో 24 లక్షల మందికి స్టార్ హెల్త్ బీమా ఉందని, పాలసీలు, ఆదాయం పరంగా తెలుగు రాష్ట్రాలకు 10% వాటా ఉందన్నారు. 1,800లకు పైగా నెట్‌వర్క్ ఆసుపత్రులు, 75 శాఖలు, సుమారు 89,000 మంది ఏజెంట్లతో ఇక్కడ సేవలు అందిస్తున్నట్లు వివరించారు.

### కోడి గుడ్లు

**14న ఫారం వద్ద రైతు అమ్మకం ధరలు (నెక్)**
(100కు రూపాయలలో)

| | |
|---|---|
| హైదరాబాద్ | 420 |
| వరంగల్ | 422 |
| విజయవాడ | 435 |
| తూ/ప గోదావరి | 410 |
| విశాఖపట్నం | 410 |
| చిత్తూరు | 488 |